క్లుప్తంగా

తహసీల్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన ఆర్డీవో



డిచ్‌పల్లి తహసీల్దార్ ప్రభాకర్‌తో మాట్లాడుతున్న ఇన్‌చార్జి ఆర్డీవో స్రవంతి

డిచ్‌పల్లి: డిచ్‌పల్లి తహసీల్ కార్యాలయాన్ని శనివారం నిజామాబాద్ ఇన్‌చార్జి ఆర్డీవో స్రవంతి సందర్శించి తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు రిజిస్టర్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా భూభారతి దరఖాస్తులు ఎన్ని వచ్చాయి.. వాటి పరిశీలన ఎంతవరకు వచ్చిందనే వివరాలను తహసీల్దార్ ప్రభాకర్‌ను అడిగి తెలుసుకున్నారు. అలాగే రేషన్ కార్డుల దరఖాస్తులపై సర్వే నిర్వహించి అర్హులైన వారికి కార్డులు మంజూరయ్యేలా చూడాలని సూచించారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణ వేగవంత చేయాలన్నారు.

భూకబ్జాపై ఎంపీడీవోకు ఫిర్యాదు



ఎంపీడీవోకు వినతి పత్రం అందిస్తున్న సిర్నాపల్లి గ్రామస్తులు

ఇందల్వాయి: మండలంలోని సిర్నాపల్లి గ్రామంలో ఇందిరమ్మ కాలనీలో రోడ్డు వెంబడి ఉన్న పంచాయతీ స్థలాన్ని కొందరు కబ్జా చేస్తున్నారని కాలనీవాసులు ఎంపీడీవో అనంత్ రావుకు శనివారం ఫిర్యాదు చేశారు. ఆక్రమించిన స్థలంలో రేకుల షెడ్‌లు, బాత్‌రూమ్‌లు కడుతూ రోడ్లను ఇరుకుగా మారుస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. పంచాయతీ సెక్రటరీతో మాట్లాడి సమస్యని పరిష్కరిస్తామని ఎంపీడీవో వారికి హామీ ఇచ్చారు.

మాస్‌లైన్ నాయకుడు రాజేందర్‌కు ఘన నివాళి



రాజేందర్ చిత్ర పటానికి నివాళులు అర్పిస్తున్న మాస్‌లైన్ శ్రేణులు

సిరికొండ: మండల కేంద్రానికి చెందిన సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ నాయకుడు రాజేందర్ 4వ వర్ధంతి సభను సీపీఐఎంఎల్ మాస్‌లైన్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రాంతంలో కూలీల సమక్షంలో ఆయన చిత్ర పటానికి నివాళులు అర్పించారు. పార్టీ నాయకులు రామకృష్ణ, రమేశ్, దామోదర్, సాయారెడ్డి, లింబాద్రి, కిషోర్, నరేష్, గంగమల్లు, అనీస్, నాగయ్య, భూమాగౌడ్, పండరి, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

లో వోల్టేజీ సమస్యను పరిష్కరించాలి

పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ 21వ వార్డులో లో వోల్టేజీ సమస్యను పరిష్కరించాలని మాజీ కౌన్సిలర్ లిక్కి శంకర్ ఏడీఈ శ్రీనివాస్‌కు శనివారం వినతి పత్రం అందజేశారు. గతేడాది నుంచి లోవోల్టేజీతో వార్డు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఏడీఈ దృష్టికి తీసుకు వచ్చారు. దీనికి ఏడీఈ స్పందిస్తూ నెల రోజుల వ్యవధిలో సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వార్డు ప్రజలు సీహెచ్ నారాయణ, పీ విజయ్, సంతోష్, సతీష్, ప్రశాంత్, నవీన్, రమేష్, దత్తు తదితరులు పాల్గొన్నారు.

సినిమాలు

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)	
స్క్రీన్-1	హిట్-10.30, 1.30, 4.30, 7.30, 10.30
స్క్రీన్-2	థండర్‌బోల్ట్స్(ఇంగ్లీష్)-11.00, 4.40
రెట్రో-1.30, 7.20, 10.30	
స్క్రీన్-3	రైడ్-2(హిందీ)-11.00,1.40,4.30, 10.30
థండర్‌బోల్ట్స్(ఇంగ్లీష్)-7.40	
పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)	
స్క్రీన్-1	హిట్-9.50, 1.05, 4.20, 7.35, 10.50
స్క్రీన్-2	రెట్రో-10.10, 4.25, 10.40
థండర్ బోల్ట్స్(3డీ)-1.35, 7.50	
స్క్రీన్-3	రైడ్-2(హిందీ)-10.00, 4.25, 10.50 రెట్రో-1.00, 7.25
స్క్రీన్-4	తుడరుమ్-10.15, 1.35
సారంగపాణి జాతకం-4.55	
రైడ్-2(హిందీ)-7.45 - జింఖానా-10.45	
లలితామహల్ రెట్రో	దేవి థండర్ బోల్ట్స్ 2డీ
నటరాజ్ రైడ్-2(హిందీ)	విజయ్ హిట్

శివారు ప్రాంతాల్లో వెలుగులేవి..?

- నగరంలో చీకట్లో పలు కాలనీలు
- రాత్రివేళ ప్రయాణికులకు ఇక్కట్లు
- ఫిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులు



గాయత్రినగర్ కాలనీలో వెలగని లైట్లు



ముబారక్ నగర్‌లో..



పోలీసు కమిషనరేట్ ఎదురుగా..

నిజామాబాద్ సిటీ : మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు కాలనీల్లో వీధిదీపాలు వెలగకపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నగర శివారు కాలనీల్లో ఈ సమస్య ఎక్కువగా ఉంది. మున్సిపల్ అధికారులకు, విద్యుత్ లైన్‌మెన్లకు ఫిర్యాదుచేసినా పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. నగరంలోని గాయత్రినగర్, సాయినగర్-2, భవానీనగర్, ముబారక్‌నగర్‌లోని పెద్దమ్మ తల్లి రోడ్డు, బోర్గాం (పి)లోని సంజీవ్‌రెడ్డి కాలనీ, టెలిఫోన్ కాలనీ, గూడెం, న్యాల్‌కల్ రోడ్డు, డిపో-2 వద్ద కొత్తగా వెలిసిన కాలనీలు, ఆనంద్‌నగర్ కాలనీలో కొన్నిచోట్ల వీధిలైట్లు వెలగడం లేదు. కొన్ని చోట్ల వీధిలైట్లు బిగించలేదు. కొన్నిచోట్ల వీధిలైట్లు కాలిపోయినా కొత్తవి బిగించలేదు.

ప్రధాన రోడ్డులలో సైతం..

నగరంలో పోలీసు కమిషనరేట్ ఎదురుగా ఏర్పాటు చేసిన లైట్లు, డివైడర్ మధ్యలో ఏర్పాటు చేసిన వీధి లైట్లు, ఫ్లడ్‌లైట్లు వెలగడం లేదు. దాంతో కంఠేశ్వర్ నుంచి బస్టాండ్ వచ్చే ద్విచక్రదారులకు, కాలినడకన వచ్చేవారికి ఇబ్బందిగా మారింది. పులాంగ్ చౌరస్తా నుంచి వినాయక్‌నగర్ వరకు వెళ్లే ప్రధాన రహదారిపై రాత్రివేళ అంధకారంగా మారింది. పులాంగ్ నుంచి ఆర్‌ఆర్‌చౌరస్తా వరకు, వర్ని చౌరస్తా నుంచి 5వ పట్టణ పోలీసు స్టేషన్ వరకు వీధిలైట్లు అక్కడక్కడ మాత్రమే వెలుగుతున్నాయి. వినాయక్‌నగర్ తెలంగాణ అమరవీరుల పార్కులో, హనుమాన్ జంక్షన్ నుంచి 100 ఫీట్ వెళ్లే రోడ్డులో వీధిలైట్లు వెలగడం లేదు. దాంతో ఆకతాయిల ఆగడాలు పెరిగాయి.

వసతులు కల్పించడంలో అధికారులు విఫలం

వీధిలైట్లు వెలగడం లేదని కాలనీవాసులు ఎన్నిసార్లు ఫిర్యాదుచేసినా బల్దియా అధికారులు, విద్యుత్ లైన్‌మెన్లు స్పందించడం లేదని స్థానికులు వాపోతున్నారు. పన్ను వసూలు చేస్తున్న బల్దియా అధికారులు వసతులు కల్పించడంలో విఫలమవుతున్నారని విమర్శలు చేస్తున్నారు. కనీసం చిన్న మరమ్మతులైన చేయాలని స్థానికులు కోరుతున్నారు.

అధికారులు స్పందించట్లేదు

ముబారక్‌నగర్‌లోని పెద్దమ్మ ఆలయం వద్ద నేను ఇంటి నిర్మాణం చేసుకుంటున్నా. రోడ్డు మొత్తం వీధిలైట్లు లేవు. ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు. మున్సిపల్ కమిషనర్‌కు సైతం ఫిర్యాదుచేశాం. అధికారులు స్పందించాలి

– సంజీవ్, ముబారక్‌నగర్‌వాసి

అధికారులు చర్యలు తీసుకోవాలి

పోలీసు కమిషనరేట్ ఎదురుగా వీధిలైట్లు వెలగడం లేదు. పెద్ద పెట్రోమాక్స్ లైట్లు, డివైడర్ మధ్యలో లైట్లు వెలగడం లేదు. దాంతో ఈ మార్గంగుండా వెళ్లేవారు ఇబ్బందులు పడుతున్నారు. వాహనదారులు గాయాలపాలవుతున్నా రు. అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందించడం లేదు. ఇప్పటికైనా అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలి.

–సుధీర్ సింగ్, ముబారక్‌నగర్‌వాసి

మరమ్మతులు చేపడుతున్నాం

నగరంలో పలుచోట్ల వీధిలైట్లు వెలగడంలేదనే ఫిర్యాదులు వస్తున్నాయి. కొన్నిచోట్ల చిన్న చిన్న మరమ్మతులు చేస్తున్నాం. ప్రధాన రోడ్డుపై లైట్ల అంశం ఏజెన్సీ కంట్రోల్‌లో ఉంటుంది. మున్సిపల్ కమిషనర్‌తో మాట్లాడి ప్రతి డివిజన్‌లో మరమ్మతులు వెంటనే చేపడతాం.

– ఇనాయత్ కరీం,మున్సిపల్ డీఈ.

"స్లాటర్‌హౌజ్"లో స్పెషల్ డ్రైవ్





స్లాటర్‌హౌజ్‌లో శుభ్రం చేస్తున్న పారిశుధ్య కార్మికులు

- 20 మందితో శుభ్రంచేయించిన అధికారులు
- ప్రతి శనివారం స్పెషల్ డ్రైవ్

సాక్షి ఎఫెక్ట్..

నిజామాబాద్ సిటీ: నగరశివారు ప్రాంతం నాగారంలోని ' మురికికూపంగా స్లాటర్ హౌజ్' అనే శీర్షికన శనివారం ప్రచురితమైన కథానానికి మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్ స్పందించారు. శనివారం ఇన్‌చార్జి ఎంహెచ్‌వో జయకుమార్ 20 మంది ప్రత్యేక పారిశుధ్య కార్మికుల బృందాన్ని పంపించి స్లాటర్‌హౌజ్‌ను పరిశుభ్రం చేయించారు. జంతువులను వధించిన తర్వాత వచ్చే వ్యర్థాలను తొలగించారు. అలాగే వాటర్ ట్యాంకును శుభ్రం చేయించారు. ఇకపై ప్రతి శనివారం స్లాటర్ హౌజ్‌లో స్పెషల్ డ్రైవ్ చేపడతామని ఇన్‌చార్జి ఎంహెచ్‌వో జయ కుమార్ తెలిపారు. స్లాటర్‌హౌజ్‌లో ఎలాంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.

మరమ్మతుల్లో జాగ్రత్తలు పాటించాలి



విద్యుత్ భద్రతా వారోత్సవాల పోస్టర్లను ఆవిష్కరిస్తున్న డీఈ రమేశ్, సిబ్బంది

డిచ్‌పల్లి డివిజన్ డీఈ రమేశ్

మోపాల్(నిజామాబాద్‌రూరల్): విద్యుత్ మరమ్మతుల్లో సిబ్బంది జాగ్రత్తలు పాటించాలని ఎన్‌పీడీసీఎల్ డిచ్‌పల్లి డివిజన్ డీఈ రమేశ్ సూచించారు. విద్యుత్ సమస్యలపై రైతులు, వినియోగదారులు టోల్ ఫ్రీ నెంబర్ 1912ను సంప్రదించాలన్నారు. శనివారం విద్యుత్ భద్రతా వారోత్సవాల్లో భాగంగా మండలంలోని తాడెం గ్రామంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా భద్రతా వారోత్సవాల వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం డీఈ రమేష్ మాట్లాడుతూ రైతులు విద్యుత్ మోటార్లు, పైపులు, ఫుట్ వాల్వ్‌లను ఏమరుపాటుతో తాకకూడదని, కరెంట్ ప్రసారం జరిగి ప్రమాదం సంభవించే అవకాశం ఉంటుందన్నారు. డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద అనధికారికంగా ఫ్యూజులు మార్చవద్దని, కాలిన తీగలను సరి చేయడం ప్రమాదకరమని సూచించారు. అనంతరం గ్రామంలో నెలకొన్న పలు విద్యుత్ సమస్యలను రైతులు ఆయన దృష్టికి తీసుకురావడంతో పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో ఏడీఈ బాలేష్, ఏఈ నాగశర్వాణి, లైన్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, మహిపాల్, రైతులు సూర్యారెడ్డి, నారాయణరెడ్డి, అనంత్‌రెడ్డి, సంతోష్, సాయిరెడ్డి, రాజారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కులగణన నిర్ణయం చరిత్రాత్మకమైనది



నగరంలో మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న బీజేపీ నాయకులు



సిరికొండలో ..

సుభాష్‌నగర్: దేశవ్యాప్తంగా కులగణన, జనగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చరిత్రాత్మకమైనదని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి మాదాసు స్వామి యాదవ్ పేర్కొన్నారు. శనివారం సాయంత్రం నగరంలోని గోల్‌హనుమాన్ చౌరస్తాలో ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, ఎంపీ అర్వింద్ ధర్మపురి, అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈసందర్భంగా స్వామి యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకుల ఒత్తిడితోనే కేంద్రం కుల, జనగణన చేపడుతుందని చెప్పుకోవడం సిగ్గుచేటని విమర్శించారు.రేవంత్‌రెడ్డి చేసిన సర్వే పూర్తిగా తప్పుల తడక అని స్వయంగా కాంగ్రెస్ నాయకులే చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు మెట్టు విజయ్, పడాల భూపతి, శ్రీధర్, రాంచందర్, మల్లేష్ గౌడ్, రాహుల్, తదితరులు పాల్గొన్నారు.

కులగణన ప్రకటనపై హర్షం

సిరికొండ: దేశంలో జనగణనతో పాటు కులగణన చేపడతామని కేంద్రం ప్రకటించడంపై బీజేపీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ చిత్ర పటానికి బీజేపీ నాయకులు పాలాభిషేకం శనివారం నిర్వహించారు. పార్టీ జిల్లా కార్యదర్శి నక్క రాజేశ్వర్, రాజేశ్వర్‌రెడ్డి, మండలాధ్యక్షుడు సంజీవ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శులు బాబురావు, రాజేందర్, రంజిత్‌రెడ్డి, గోవింద్, మధు, ప్రభాకర్, లింబాద్రి, రాజు, గోపి, మారుతి, ఒడ్డెన్న, శంకర్, మహిపాల్, రాజు, సురేష్, గంగాదాసు తదితరులు పాల్గొన్నారు.

దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న నాయకులు

నిజామాబాద్ సిటీ : బహుజన వామపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో చేపడుతున్న మే 20న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని బీఎల్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిద్ధిరాములు పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో జేఏసీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దండి వెంకట్ మాట్లాడుతూ ఈసమ్మెలో తొమ్మిది బహుజన, వామపక్ష, కార్మిక సంఘాల జేఏసీ నాయకులు పాల్గొంటారని తెలిపారు. కార్మిక వ్యతిరేక నాలుగో లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, కార్మిక వర్గానికి కనీస వేతనం రూ.30 వేలు, ఈపీఎఫ్, పెన్షన్ రూ.15 వేలు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కె.దానయ్య, యాకన్న, చంద్రశేఖర్ ప్రసాద్, యాదగిరి, గంగా శంకర్‌లు పాల్గొన్నారు.

నేడు స్వర్ణామృత ప్రాసన మందు పంపిణీ

మోపాల్: మండలంలోని నర్సింగ్‌పల్లి ఇందూరు తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం ఉదయం 6.30 నుంచి 12 గంటల వరకు స్వర్ణామృత ప్రాసన మందు పంపిణీ చేస్తున్నట్లు మా పల్లె చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 15 ఏళ్లలోపు చిన్నారులకు మందును ఉచితంగా వేయనున్నామని పేర్కొన్నారు. కావున ప్రజలు సకాలంలో వచ్చి చిన్నారులకు మందు వేయించుకోవాలని వారు కోరారు.

'పది'లో ప్రతిభ చూపిన విద్యార్థినికి సన్మానం



క్రితిని అభినందిస్తున్న జిల్లా జడ్జి భరతలక్ష్మి



విద్యార్థినులను సన్మానిస్తున్న హెచ్‌ఎం ఆనంద్, ఉపాధ్యాయులు

ఖలీల్‌వాడి : పది ఫలితాల్లో ఉత్తమప్రతిభ కనబరిచిన జిల్లా కేంద్రంలోని కాకతీయ విద్యాసంస్థకు చెందిన ఎస్. క్రితిని జిల్లా జడ్జి భరతలక్ష్మి శనివారం అభినందించి సన్మానం చేశారు. క్రితి పదోతరగతిలో 596/600 మార్కులు సాధించింది. ఈ సందర్భంగా జిల్లా జడ్జి మాట్లాడుతూ జిల్లా విద్యార్థి రాష్ట్రస్థాయి మార్కులు తెచ్చుకోవడం వారి తల్లిదండ్రులకే కాకుండా జిల్లాకు రాష్ట్రస్థాయిలో గుర్తింపు తెచ్చిందని తెలిపారు. క్రితిని కేటీఎస్ యాజమాన్యం, ఉపాధ్యాయులను అభినందించారు. కార్యక్రమంలో కేటీఎస్ డైరెక్టర్ సిహెచ్. రామోజీరావు, విద్యార్థిని తండ్రి డాక్టర్ కృష్ణ తదితరులున్నారు.

పదో తరగతి టాపర్లకు..

డిచ్‌పల్లి: మండలంలోని ఘన్‌పూర్ హైస్కూల్ విద్యార్థులు ఏ.స్వాతి, సుప్రియ పదోతరగతి ఫలితాల్లో మంచి మార్కులు సాధించి పాఠశాల ఫస్ట్, సెకండ్ వచ్చారు. శనివారం రాత్రి పాఠశాల హెచ్ఎం ఆనంద్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ.. స్వాతి, సుప్రియ లకు పై చదువుల కోసం తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఉపాధ్యాయులు, గ్రామపెద్దలు, యువకుల సహకారంతో తమ పాఠశాల విద్యార్థులు వచ్చే విద్యాసంవత్సరం పదో తరగతి ఫలితాల్లో మండల టాపర్లుగా నిలిచేలా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నారాయణ, సంతోష్, మానవతసదన్ కేర్‌టేకర్, రమేష్, ఎస్ఎంసీ ఛైర్మన్ గంగమణి, సాయినాథ్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

సమాజ సేవలో రోటరీ సభ్యులు ముందుండాలి



శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న రోటరీ డిస్ట్రిక్ట్ 3150 గవర్నర్ డాక్టర్ శరత్ చౌదరి

డిచ్‌పల్లి(నిజామాబాద్‌రూరల్): సమాజానికి ఏం కావాలో తెలుసుకుని ఆ పనులు చేయడంలో రోటరీ క్లబ్ సభ్యులు ముందుండాలని రోటరీ డిస్ట్రిక్ట్ 3150 గవర్నర్ డాక్టర్ శరత్ చౌదరి అన్నారు. నిజామాబాద్ రోటరీ క్లబ్ ఆఫ్ జెమ్స్ ఆధ్వర్యంలో శనివారం బర్దిపూర్ శివారులోని ఓ హోటల్‌లో శనివారం రోటరీ డిస్ట్రిక్ట్ 3150 రీజనల్ పరిధిలోని 39 రోటరీ క్లబ్‌లకు చెందిన ఎలక్టెడ్ అధ్యక్ష, కార్యదర్శులకు రెండు రోజుల శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ఆయన ప్రారంభించి, మాట్లాడారు. పేద, ధనిక తారతమ్యం లేకుండా సమాజానికి చేస్తున్న సేవలకు గానూ రోటరీ క్లబ్‌లకు ప్రతియేటా 4స్టార్ రేటింగ్ రావడం హర్షణీయమన్నారు. అనంతరం ఎలక్టెడ్ గవర్నర్ రాంప్రసాద్ మాట్లాడుతూ.. రోటరీ సభ్యులందరూ కలిసిమెలిసి ఐకమత్యంగా ఉండి మన లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. 2025-26 సంవత్సరంలో రోటరీ డిస్ట్రిక్ట్ 3150 పరిధిలో కోటి మొక్కలు నాటాలని లక్ష్యంగా నిర్ణయించినట్లు తెలిపారు. ఇందుకు ప్రతి సభ్యుడు సహకరించాలని ఆయన కోరారు. గుంటూరుకు చెందిన డాక్టర్ రవి వడ్లమాని బెస్ట్ ప్రెసిడెంట్‌గా ఎంపికైనట్లు, మే 7న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ఆయన అవార్డు అందుకోనున్నట్లు తెలిపారు. నిజామాబాద్ రోటరీ క్లబ్ ఆఫ్ జెమ్స్ అధ్యక్షుడు పద్మ శ్రీనివాస్, కార్యదర్శి గౌరీ శంకర్, కన్వీనర్ రంజిత్ సింగ్ ఠాకూర్, డిస్ట్రిక్ట్ అసిస్టెంట్ గవర్నర్ (ఎలెక్ట్), తాళ్ల రాజశేఖర్ రెడ్డి, బిబో శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	96,700	వెండి(కిలో)	1,00,000
22 క్యారెట్స్	89,260		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	190
		లైవ్	160
స్కిన్‌లెస్	220	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	8	16	గాజరుగడ్డ	30	60
బెండకాయ	40	50	పచ్చిమిర్చి	35	50
బీరకాయ	50	80	దోసకాయ	20	40
దొండకాయ	30	50	ఆలుగడ్డ	25	50
బీర్నీసుకాయ	80	120	గోబిగడ్డ	8	16
కాకరకాయ	35	60	గోబిపువ్వు	25	50
వంకాయ	20	40	బీట్‌రూట్	25	50
పాలకూర	20	40	కరివేపాకు	50	80
మెంతికూర	70	100	చామగడ్డ	60	80
కొత్తిమీర	20	40	గోరుచిక్కుడు	40	60
పుదీనా	40	60	చిక్కుడుకాయ	40	60
క్యాప్సికం	40	80	మామిడికాయ	30	50

–సుభాష్‌నగర్

నీట్ పరీక్ష కేంద్రం పరిశీలన

బోధన్‌టౌన్(బోధన్): బోధన్‌లో ఏర్పాటు చేసిన నీట్ పరీక్షా కేంద్రాన్ని ఏసీపీ శ్రీనివాస్ పరిశీలించారు. పరీక్ష నిర్వహణకు కావాల్సిన ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడారు. ఆదివారం జరుగనున్న నీట్ పరీక్ష కోసం బోధన్‌లో ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెండు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఒక్కో పరీక్షా కేంద్రంలో 430 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారని, పరీక్ష కేంద్రం పరిధిలో 144 సెక్షన్ ఉంటుందని వెల్లడించారు. ఏసీపీ వెంట సీఐ వెంకట నారాయణ, అధ్యాపకులు ఉన్నారు.

బీమా పాలసీదారుల ప్రీమియంపై జీఎస్టీ ఎత్తివేయాలి



మాట్లాడుతున్న బీమా ఏజెంట్ల సంఘం అధ్యక్షుడు మందుల దినేష్

నిజామాబాద్‌నాగారం: జీవిత బీమా తీసుకుంటున్న పాలసీదారుల ప్రీమియంపై జీఎస్టీని ఎత్తివేయాలని జీవిత బీమా ఏజెంట్ల సంఘం అధ్యక్షుడు మందుల దినేష్ అన్నారు. శనివారం భారతీయ జీవిత బీమా ఏజెంట్ల సంఘం కార్యవర్గ విస్తరణ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. రూ. లక్ష పాలసీని వెంటనే తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో లియాఫీ కార్యదర్శి లింగన్న , కోశాధికారి మోలుగు సుధాకర్, డివిజనల్ నాయకులు బిల్లా మహేష్,, అల్లోళ్ల శ్రీనివాస్ రెడి, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్లు పాల్గొన్నారు.

అందాల పోటీలు రద్దు చేయాలని కరపత్రాల పంపిణీ



కరపత్రాలు పంచుతున్న పీవోడబ్ల్యూ, ఐద్వా నేతలు

నిజామాబాద్ సిటీ : రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్‌లో నిర్వహించనున్న ప్రపంచ అందాల పోటీలను రద్దు చేయాలని పీవోడబ్ల్యూ, ఐద్వా నేతలు డిమాండ్‌చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని కోటగల్లి, గాయత్రినగర్, శివాజీనగర్, సాయినగర్ తదితర కాలనీల్లో స్థానికులకు ఇందుకు సంబంధించిన కరపత్రాలు పంపిణీ చేశారు. అందాల పోటీలకు వ్యతిరేకంగా ఐక్యవేదిక ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పీవోడబ్ల్యూ నేత గోదావరి, ఐద్వా నేత సుజాత, ఏఐఎస్ఎఫ్ఐ నేత అంజలి, పీడీఎస్‌యూ నేత మహిపాల్ మాట్లాడుతూ... నిత్యం మహిళలపై అఘాయిత్యాలు పెరుగుతున్నాయని, ఇటువంటి పరిస్థితుల్లో అందాల పోటీలు నిర్వహించడం సరికాదన్నారు. పోటీలు రద్దుచేయకుంటే పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామన్నారు.